# సర్కారుకు అప్పు.. ప్రజలు తుక్కుతుక్కు?

- జనవరి నుంచి 15 ఏండ్లు దాటిన వాహనాల నిషేధం
- కేంద్రం నుంచి 550 కోట్ల కోసం ప్రభుత్వం కొత్తపాలసీ
- 18 లక్షల పేద కుటుంబాలపై 'బండి' భారం

హైదరాబాద్, అక్టోబర్11( నమస్తే తెలంగాణ): ప్రజలపై మరోభారం మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ పేరిట కొత్త పాలసీని అమల్లోకి తేబోతున్నది. కేంద్ర మోటారు వాహన చట్టంలోని స్క్రాపింగ్ పాలసీని రాష్ట్రంలో అమలు చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పాలసీ ప్రకారం 15 ఏళ్ల కాలం దాటిన వాహనాలను 2025 జనవరి ఒకటో తేదీ నుంచి తుక్కుగా మార్చబోతున్నట్టు తెలిపింది. ప్రజల ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం కేంద్రం ఇచ్చే అప్పులు, ప్రోత్సాహాలకు కక్కుర్తిపడే ప్రభుత్వం ఈ పాలసీని అమల్లోకి తెస్తున్నదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటు ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రభుత్వ వాహనాలు కూడా తుక్కుగా మార్చాల్సి వస్తుంది. వాటి స్థానంలో ఒకేసారి కొత్తవి కొనుగోలు చేయాలంటే, ప్రజలపై మరింత భారం పడే అవకాశం ఉంటుంది.

### అంగీకరించని కేసీఆర్ ప్రభుత్వం

తుక్కు పాలసీని కేంద్ర ప్రభుత్వం 2021లోనే అమల్లోకి తెచ్చింది. కానీ రాష్ట్రంలో దీనిని అమలు చేయడానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అంగీకరించలేదు. ఈ పాలసీ కారణంగా దాదాపు 18 లక్షల ద్విచక్ర వాహనాలను తక్షణమే తుక్కుగా మార్చాల్సి ఉంటుంది. ఇది పేదలపై ప్రభావం చూపుతుందనే నాడు కేసీఆర్ ప్రభుత్వం అంగీకరించలేదు. కాగా ప్రస్తుత ప్రభుత్వం ఈ విధానాన్ని అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి ఈ విధానం అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడున్న నిబంధనల ప్రకారం వాహనం 15 ఏళ్ల కాలం తీరినప్పటికీ.. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసైతే గ్రీన్ ట్యాక్స్ చెల్లించి మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. తుక్కు పాలసీ ఉత్తర్వుల ప్రకారం 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు ఇక మీదట రోడ్లపై తిరగనివ్వరు.

### అప్పులు, ప్రోత్సాహకాల కోసమేనా?


తుక్కు పాలసీ అమలు చేస్తే రాష్ట్రానికి రూ.150 కోట్ల తక్షణ ప్రోత్సాహం లభిస్తుంది. కాల నిర్ధారణ పరీక్ష మిషన్లు, ఆటోమెటిక్ టెస్టెడ్ మిషన్లు, తదితరాల కొనుగోలు కోసం దాదాపు రూ.450 కోట్ల నుంచి రూ.550 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం అప్పుగా ఇవ్వనుంది. వీటి కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ పాలసీకి ఆమోదముద్ర వేసినట్టుగా చర్చ జరుగుతున్నది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దాదాపు 20 లక్షల కుటుంబాలపై ప్రభావం చూపనుంది. ప్రస్తుతం రవాణాశాఖ వద్ద అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం రాష్ట్రంలో 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకు పైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 21 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు, (రాష్ట్ర వ్యాప్తంగా మరో 6 లక్షలు అదనం), మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1000 ఆర్టీసీ బస్సులు, మరో పదివేల వరకు ప్రభుత్వ వాహనాలు కాలపరిమితి దాటాయి. తుక్కు పాలసీ అమల్లోకి వస్తే వీటన్నింటినీ ఒకేసారి తుక్కుగా మార్చాల్సి ఉంటుంది. దీంతో ఇటు ప్రజలపై, అటు ప్రభుత్వంపై కూడా భారం పడనుంది.


దసరా శుభాకాంక్షలు
నేడే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCK BUSTER
దసరా శుభాకాంక్షలు
నేడే చూడండి





దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND




AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRAM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | ASHOKA ONE MALL - KUKATPALLY | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN BALANAGAR | M CUBE MALL - ATTAPUR
GACHHIBOWLI | AMEERPET | AMR MALL MOULALI
MOVIETIME CINEMAS SKY MALL - SANATHNAGAR
GPR - KUKATPALLY | APRNA CINEMA - NALLAGANDLA
SECUNDERABAD | AAA CINEMAS AMEERPET
SRISAIRAJA 70MM - MUSHEERABAD


దసరా శుభాకాంక్షలు నేడే చూడండి
BLOCKBUSTER HIT..




సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తమిళ్ వెర్షన్
GLOBAL CINEMAS LLP

"DAAVUDI" SONG
HAS BEEN ADDED IN THEATERS WATCH @ ENJOY
విజయవంతమైన 3వ వారం
BOX OFFICE EMPEROR
దసరా శుభాకాంక్షలు




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 11.30,3.00,6.30,10.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.30,3.00,6.30,10.45
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.15,9.15